మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



## గాంధీజీ మార్గం
# యువతకు మార్గదర్శకం

**కోర్టు భవన మరమ్మత్తులను పరిశీలించిన దేవరకద్ర ఎమ్మెల్యే**

**దేవరకద్ర, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** గాంధీజీ సిద్ధాంతాలు భావి తరాలకి తెలియాలి. మహాత్మా గాంధీజీ ప్రబోధించిన సత్యం, అహింస, మానవాళి నిత్య జీవితానికి భలమైన శక్తినిస్తాయని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం దేవరకద్ర మండల కేంద్రంలో గాంధీ జయంతినీ పురస్కరించుకొని మహాత్మా గాంధీ కి ఘనంగా నివాళులర్పించిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యం, అహింస, సత్యాగ్రహమే ఆయుధాలుగా స్వాతంత్ర ఉద్యమాన్ని తనదైన శైలిలో ముందుండి నడిపించిన స్వాతంత్ర ఉద్యమ నాయకుడు మహాత్మా గాంధీ అని అన్నారు. అనంతరం దేవరకద్ర మండలంలో కోర్టు భవన మరమ్మత్తులను దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, ఈవో సీతానాయక్, దేవరకద్ర కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గాంధీ జయంతిని పురస్కరించుకొని
గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన దేవరకద్ర ఎమ్మెల్యే



హర్యానా, చండీగఢ్ బిజెపి రాష్ట్రాల ఇన్చార్జి మంత్రి శ్రీనివాస్

## నియోజకవర్గం ఏర్పాటు కోసం కృషి చేస్తా

**హర్యానా, చండీగఢ్ బిజెపి రాష్ట్రాల ఇన్చార్జి మంత్రి శ్రీనివాస్**

**అమరచింత అక్టోబర్ 3,ప్రభాతవార్త;** కేంద్ర ప్రభుత్వం నియోజకవర్గాల పునర్ విభజనలో భాగంగా అమరచింత నియోజకవర్గ ఏర్పాటు కోసం కృషి చేస్తానని హర్యానా, చండీగఢ్ బిజెపి రాష్ట్రాల ఇన్చార్జి మంత్రి శ్రీనివాస్ తెలిపారు. విజయదశమి వేడుకలు సందర్భంగా గురువారం రాత్రి అమరచింతకు వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 2026 లో కొత్త నియోజకవర్గాలు ఏర్పాటు కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని గతంలో అమరచింత నియోజకవర్గం కోల్పోవడం బాధాకరమని నూతన నియోజకవర్గం సాధించేందుకు అఖిలపక్షం నాయకులు కృషి చేయాలని ఆయన కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వం వనపర్తి జిల్లా కేటాయించిన కేంద్రీయ విద్యాలయం వెనకబడ్డ అమరచింత మండలంలోని ఏర్పాటు చేయాలని ఆయనను కొందరు కోరారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రతిపాదనలు పంపిస్తే కేంద్ర ప్రభుత్వ అధికారులతో మాట్లాడి అమరచింతలో కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగరాజు గౌడ్ తో మంత్రి శ్రీనివాస్ అమరచింత అభివృద్ధిపై చర్చించారు. అలాగే అమరచింత మున్సిపల్ కేంద్రంలోని ఒక యూనియన్ బ్యాంకు ఉండడంవల్ల ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అమరచింతలో ఎస్బిఐ బ్యాంక్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అమరచింతలో ఎస్బిఐ బ్యాంక్ ఏర్పాటు కోసం సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కలిసిన వారిలో రఘు, సతేందర్, శంకర్, పోతు రాము, ఉషన్న, సాయి, సందీప్ తదితరులు ఉన్నారు.

## తమ బిడ్డ రాకతో మురిసిన
# కొండారెడ్డిపల్లి



జమ్మి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

- కొండారెడ్డిపల్లిలో ఘనంగా దసరా సంబురాలు
- స్వగ్రామంలో దసరా పండుగను జరుపుకున్న సీఎం రేవంత్‌రెడ్డి
- గజమాల, బోనాలు, పూలవర్షంతో సీఎంకు ఘన స్వాగతం



ప్రత్యేక పూజల్లో పాల్గొని బయటకు వస్తున్న సీఎం



ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

**వంగూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** సాధారణ వ్యక్తిగా గ్రామం నుంచి వెళ్లి జెడ్పీటీసీగా రాజకీయ రంగ ప్రవేశం చేసి అంచెలంచెలుగా ఎదుగుతూ తన రాజకీయ ప్రస్థావాన్ని కొనసాగిస్తూ ఏ స్థాయిలో ఉన్న దసరా పర్వదినాన్ని మాత్రం తన స్వగ్రామంలో చేసుకోవడం అనవాయితీగా కొనసాగుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి సీఎం హోదాలో దసరా ఉత్సవాల్లో పాల్గొనేందుకు స్వగ్రామానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కొండారెడ్డిపల్లి ప్రజలు గజమాల, బోనాలు, బతుకమ్మలు, పూలవర్షంతో ఘన స్వాగతం పలుకుతూ మురిసిపోయారు. గురువారం ప్రత్యేక హెలికాప్టర్‌లో తన స్వగ్రామమైన కొండారెడ్డిపల్లికి చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి ఓపెన్‌టాప్ జీప్‌లో గ్రామంలోని ప్రజలను పలుకరిస్తూ రంగు రంగుల బతుకమ్మలతో, గజమాలతో పూల వర్షం కురిపిస్తూ గ్రామస్తులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి హోదాలో స్వగ్రామానికి రావడంతో గ్రామస్తులు ఆనందోత్సవాలతో ఉప్పొంగిపోయారు. గ్రామ పంచాయతీ కార్యాలయం, ప్రాథమిక వైద్యశాల, యాదయ్య స్మారక గ్రంథాలయ భవనం, కమ్యూనిటీ భవనంతో పాటు పలు అభివృద్ధి పనులను రాష్ట్ర మంత్రులు ప్రారంభించడంతో వాటిని సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. గ్రామంలోని హనుమాన్ దేవాలయానికి చేరుకోవడంతో ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో సీఎంకు ఘన స్వాగతం పలికారు. ఆంజనేయస్వామిని సీఎం దర్శించుకొని ప్రత్యేక పూజలు గావించారు. సాయంత్రం దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ శివారులోని జమ్మిచెట్టు వద్దకు చేరుకొని జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించి గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. దసరా పండుగ సందర్భంగా స్వగ్రామానికి సీఎం రేవంత్‌రెడ్డి రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించి బందోబస్తును ఏర్పాటు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంట జిల్లా శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీఎన్‌రెడ్డి, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



రావణ దహన వేడుకల్లో పాల్గొన్న ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే యెన్నం

## దుర్గుణాలను
# దహనం చేద్దాం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- ఎంపీ డీకే అరుణతో కలిసి రావణ దహనం
- మహబూబ్‌నగర్‌లో కనులపండువగా దసరా వేడుకలు

**మహబూబ్‌నగర్‌బ్యూరో, అక్టోబరు3, ప్రభాతవార్త:** మనిషిలో ఉన్న దుర్గుణాలను ఈ దసరా పండుగ సందర్భంగా దహనం చేద్దాం అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దసరా పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం బాలుర జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన రావణ దహనం కార్యక్రమానికి మహబూబ్‌నగర్ ఎంపి డికెఅరుణతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరైమాట్లాడారు. ఈ సంవత్సరం దుర్గా మాత అనుగ్రహం మనమీద ఉంది కాబట్టి మన మహబూబ్‌నగర్‌కు ఇంజనీరింగ్ లాకళాశాలతో పాటు ఐఐఐటి కళాశాల సైతం వచ్చాయని, అమ్మవారి అనుగ్రహం ఈసంవత్సరం కూడా ఇలాగే ఉండాలని ఆకాంక్షించారు. ఈర్షాద్వేషాలను వదిలి సుఖసంతోషాలతో మహబూబ్‌నగర్ ప్రజలు కలిసిమెలిసి సోదరభావంతో జీవించాల న్నారు. అనంతరం దసరాసంబరాలలో భాగంగా వివిధ రూపాల్లో ఏర్పాటు చేసిన తారా జువ్వలు ఆహుతులను, ప్రజలను అలరించాయి. కార్యక్రమంలో కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఆర్య సమాజ్ అధ్యక్షులు డాక్టర్ భరద్వాజ్ నారాయణరావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు గోపాల్ యాదవ్, ఖాజా పాషా, రాషెద్ ఖాన్, ప్రశాంత్ , అంజద్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా విజయదశమి సంబురాలు

- సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన కందనూలు
- అంగరంగం వైభవంగా ట్యాంక్ బండ్‌పై ఏర్పాట్లు
- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి దంపతులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 03 ప్రభాత వార్త:** మంచిపై చెడు విజయాన్ని సాధించడమే విజయదశమి ప్రతీక అని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. విజయానికి ప్రతీక దుర్గామాత ప్రతికలే తెలంగాణ ఆడపడుచులని, మన సాంస్కృతి సంప్రదాయాలను, కాపాడే విధంగా మహిళలు వివిధ పూలతో ముస్తాబు చేసి బతుకమ్మ ఏర్పాటు చేసి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో మినీ ట్యాంక్‌బండ్‌పై మునుపెప్పుడు లేని విధంగా డీజే పాటలు, మహిళల బొడ్డెమలు, యువతుల డ్యాన్సులతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో వివిధ గ్రామాల నుంచి, పట్టణాల నుంచి వచ్చిన మా ఇంటి ఆడపడుచులు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకోవడం సంతోషమైన విషయమని ఆనందం చేశారు. గత ప్రభుత్వంలో ఆడపడుచులు పోవాలంటే రూ.500 నుంచి రూ.1000 రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉండేదని, నేడు కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణం కలిగించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. గత 15 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలు అనేక హామీలు ఇచ్చారు తప్ప ఏ ఒక్క హామీ నేరవేర్చలేదని, పేదలకు డబల్ బెడ్ రూమ్ అని ఆశ చూపారే తప్ప ఏ ఒక్క డబల్ బెడ్ రూమ్ అందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ నాయకుల మాటలు కోటలు దాటే తప్ప అభివృద్ధి మాత్రం శూన్యమని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మాజీ కౌన్సిలర్లు కొత్త శ్రీనివాసులు, నిజామొద్దీన్, తీగల సురేంద్ర, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక
పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దంపతులు



విజయదశమి వేడుకలకు హాజరైన పట్టణ నాయకులు

## చర్ల కోల లక్ష్మమ్మకు
# అంతిమ వీడ్కోలు

**అశ్రు నయనాల మధ్య అంతిమయాత్ర**

**మాతృమూర్తికి కన్నీటి వీడ్కోలు పలికిన కుమారులు మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి, శ్రీధర్ రెడ్డి,కుటుంబ సభ్యులు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబరు3 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలం ఆవంచ గ్రామంలో కీ.శే.చర్లకోల లక్ష్మమ్మ అంత్యక్రియలు ముగిసాయి. స్వగృహం నుండి వ్యవసాయ పొలం వరకు అంతిమయాత్ర నిర్వహించారు. తల్లి లక్ష్మమ్మ పాడే మోసి మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అశ్రునయనాలతో వీడ్కోలు పలికారు. అంతిమయాత్రలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, అంజయ్య యాదవ్, ఎమ్మెల్సీలు నవీన్ కుమార్ రెడ్డి, కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి జడ్చర్ల నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు, గ్రామస్థులు, పాల్గొన్నారు.



## ఘనంగా కొత్త కేశవులు జయంతి

**నివాళులర్పించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

**జడ్చర్ల, అక్టోబరు3 ప్రభాతవార్త :** జడ్చర్ల పట్టణం ఎంపీడీవో ఆవరణలో కొత్త కేశవులు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన గాంధీజీ చిత్రపటానికి లాల్ బహదూర్ శాస్త్రి కొత్త కేశవులు భారత్ మాతాకి చిత్రపటాలకు పూల మాల వేసి ఎమ్మెల్యే అనిరు ధ్‌రెడ్డి ఈ సందర్భంగా మొట్టమొదటిది ఎమ్మెల్యే కొత్త కేశవులు సేవలను కొనియా డారు. ఆయన చేసిన సేవలను మరవలేనివి జయంతి వేడు కలు కొత్త కేశవులు స్మారక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కొత్త కేశవులు జయంతి వేడు కలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలోని జోహార్ బాబు చం ద్రమౌళి రామ్మోహన్ కిషోర్ గోనెల రాధాకృష్ణ జయ ప్రకాష్ బి శివకు మార్ మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత, వైస్ చైర్మన్ సారిక, కౌన్సి లర్స్ రాజు , చౌహాన్, లత, జ్యోతి, సతీష్ , రమేష్ , ఉమాదేవి ,బుక్కవెంకటేశం, బి.శివకుమార్, మార్కెట్ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు నాయకులు పాల్గొన్నారు.



కొత్త కేశవులు విగ్రహం
వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

## 108లో ప్రసవం...
### ఆడశిశువును ప్రసవించిన మహిళ

**లింగాల, అక్టోబరు 3 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామానికి చెందిన సింధు కాన్పు కోసం లింగాల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చింది. అక్కడ సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఇక్కడ కాన్పు చేయడం కష్టమని నాగర్ కర్నూల్ ఏరియా ఆసుపత్రికి 108 అంబులెన్స్ లో పంపించారు. మార్గమద్యలో 108 అంబులెన్స్ లో గర్భిణీ సింధుకు నొప్పులు అధికంగా రావడంతో 108లోనే ఈఎంటి శివశంకర్ కాన్పు చేశారు. ఆడశిశువు జన్మనిచ్చింది. తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నారు. కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఆశ కార్యకర్త, పైలట్ కిషోర్ ఉన్నారు.



108 లోనే ఆడబిడ్డకు జన్మనిచ్చిన మహిళ

## చిన్నబోయిన చిన్నయకుంట చెరువు

**చెరువు నుండి నీటిని తొలగింపు తీవ్రంగా నష్టపోయిన మత్స్య కార్మికులు**

**ఖిల్లా గణపురం అక్టోబర్ 3,ప్రభాతవార్త;** అధికార పార్టీకి చెందిన ఒక నాయకుడు స్వార్థం తన వరి చేను కోతకు వచ్చిందని చెరువులో నీళ్లు ఉంటే ఇబ్బంది అవుతుందని చిన్నయ్యకుంటలో ఉన్న నీటిని తూము తొలగించడంతో చెరువులో ఉన్న నీరు దాదాపు 8 ఫీ ట్లకు పైగా వృధాగా వాగులో కలిసిపోయింది. దీంతో 40 వేల రూపాయలు ఖర్చు చేసి చెరువులో వదిలిన చేప పిల్లలు అన్ని బయటకు వెళ్లిపోవడంతో మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మత్స్యకారులు రైతులు కథనం ప్రకారం మలికి మియాన్ పల్లి గ్రామ పరిధిలోని చిన్నయ్య కుంట చెరువు ఒక్కటే గ్రామానికి ఆధారం ఈ చెరువు కింద 30 ఎకరాలు అధికారికంగా 50 ఎకరాలు అనధికారికంగా సాగు అవుతున్నది చెరువు లోపల బీసీ ఎస్టీ సామాజిక దానికి చెందిన దాదాపు 30 మంది రైతులు కులాలు కూడా వరి సాగు చేస్తున్నారు. చెరువు కింద ఆయకట్టు రైతులు లోపల ఉన్న రైతులకు పలుమార్లు నేటి విషయంలో గొడవలు జరిగాయి. దీంతో నీటిపారుదల శాఖ అధికారులతో పాటు రెవెన్యూ అధికారులకు ఆయకట్టు దారులు ఫిర్యాదు చేసి నీటిని బయటకు తీయకుండా ఆపివేశారు చెరువులో నీరు పది ఫీట్లకు పైగా నిలిచిపోవడంతో చెరువు లోపట ఉన్న రైతులు తమ నాట్లు మునిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు రోజుల క్రితం అధికార పార్టీ నాయకులు ఇద్దరు తమ వరి చేనులు కోతకు వచ్చాయని చెరువులో నీళ్లు ఉంటే నీరు బయటకు వచ్చి వరిసెలు కోయడానికి ఇబ్బందులు ఎదుర్కొంటామని సెటప్ ను పైకి ఎత్తి రెండు రోజులుగా చెరువులో నీటిని పూర్తిగా ఖాళీ చేశారు. దీంతో ఆయకట్టు రైతులతో పాటు మత్స్య కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లిందని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయాలనుకున్న వరుసగా సెలవులు ఉండటంతో ఏమి చేయలేకపోయామని, రెవెన్యూ నీటిపారుదల శాఖ అధికారులకు ఫోన్లు చేసిన స్పందించలేదని, సంబంధిత జిల్లా మత్స్యశాఖ తో పాటు రెవెన్యూ అధికారులు కల్పించుకుని మత్స్య కార్మికులకు నష్టపరిహారం చెల్లించి చెరువు నుండి నీటిని తొలగించిన వారిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరుకున్నారు.



తూము నుండి నీటిని
తొలగించడంతో వట్టిపోయిన
చిన్నయకుంట చెరువు



పిల్ల కాలువల వెంబడి బయటకు
వెళ్ళిపోతున్న చేప పిల్లలు



బీచుపల్లి పుణ్యక్షేత్రంలో
చౌడేశ్వరి దేవికి చక్రస్థానం నిర్వహించిన భక్తులు

## బీచుపల్లి పుణ్యక్షేత్రంలో
# చౌడేశ్వరి దేవికి చక్రస్థానం

**పెబ్బేర్, అక్టోబరు 3 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపాలిటీలో దసరా నవరాత్రి ఉత్సవాలలో తొగుట వీర క్షత్రియుల సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భాగంగా శుక్రవారం రోజు శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవికి బీచుపల్లి పుణ్యక్షేత్రం కృష్ణా నదిలో చక్రస్థానం ఘనంగా నిర్వహించారు అమ్మవారికి అభిషేకం, నదిస్నానం, మంగళహారతి భక్తులు పసుపు రాసుకొని డాన్స్ చేస్తూ చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ సభ్యులు పెనుగొండ శ్రీనివాసులు, నరసింహ, బుచ్చిబాబు, సుధాకర్, గోవిందు, బలపాల రమేష్, భాస్కర్, మల్లి, రాఘవేందర్, నవీన్, రాజు, విజయబాబు, పూజారి హరి నారాయణ, ప్రసాద్, రవికుమార్ తదితరులు పాల్గొని చౌడేశ్వరి దేవి చక్రస్నానం, పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పేదింటి విద్యార్థికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**చిన్న చింతకుంట, అక్టోబరు 3 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన పేదింటి విద్యార్థి జొన రేచల్ డిఆర్ పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కాలేజీలో మెడికల్ సీటు సాధించింది. కాలేజీ ఫీజు చెల్లించలేని దుస్థితిలో కుటుంబ సభ్యులు ఉండడంతో శుక్రవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డిని విద్యార్థితో పాటు తల్లిదండ్రులు కలవడంతో ఆయన వెంటనే స్పందించి రూ.50 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంబిబిఎస్ సీటు సాధించడం అభినందనీయమని, విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్న నానుడిని నిజం చేసిందని ఆయన కొనియాడారు. భవిష్యత్తు లో విద్యార్థికి అండగా ఉంటానని తెలిపారు. అడిగిన వెంటనే ఆర్థిక సహాయం అందించి మాకు కొండంత ధైర్యాన్ని ఇచ్చిన ఎమ్మెల్యేకు విద్యార్థిని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, నాయకులు ఎస్ వెంకటేష్, అక్బర్, శేఖర్, యాకూబ్, శంకర్ తదితరులు ఉన్నారు.



ఆర్థిక సహాయం అందిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

## ఆత్మకూరులో ఘనంగా దసరా వేడుకలు

**ఆత్మకూర్ అక్టోబర్ 3, ప్రభాతవార్త;** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంతో పాటుగా మండలంలోని వివిధ గ్రామాలలో గురువారం రోజు ప్రజలు దసరా పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ముఖ్యంగా ఆత్మకూరు పట్టణంలోని సాయిబాబా మందిరం మరియు బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం, వెంకటేశ్వర స్వామి దేవాలయాలను ప్రత్యేకంగా అలంకరించడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని తిప్పడంపల్లి, దేవరపల్లి, రేచింతల, జూరాల గుంటిపల్లి తదితర గ్రామాలలో విజయదశమి వేడుకలకు సంబంధించి ప్రజలు గురువారం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జమ్మి ఆకును ఒకరినొకరు పంచుకుంటూ విజయదశమి వేడుకలు జరుపుకున్నారు. మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో మాత్రం గురువారం రాత్రి ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా తదితరులు నేతృత్వంలో చెడుపై మంచి విజయం సాధించిన విజయాన్ని పురస్కరించుకొని రావణ దహనాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులతో పాటుగా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ కలెక్టర్ కావడం గర్వకారణం

### స్నేహ మిత్ర మండలి అభినందన

**నారాయణపేట టౌన్, అక్టోబరు 3 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన ఆర్టీసి కంట్రోలర్ స్నేహ మిత్ర మండలి సభ్యుడైన శ్రీనివాస్, వసుంధర దంపతుల కూతురు వీణ గ్రూప్ 1లో డిప్యూటీ కలెక్టర్‌గా పోస్టింగ్ దక్కడం మా స్నే హ మిత్ర మండలికి గర్వకారణమని మిత్ర మండలి సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలో డిప్యూటీకలెక్టర్ వీణను మిత్ర సభ్యులు అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్నేహ మిత్ర మండలి సభ్యులు డి.మల్లేష్, మిర్చి వెంకటయ్య, గోపాల కృష్ణ, శీల చంద్రశేఖర్ రెడ్డి, వకీల్ ప్రశాంత్, జగదీష్, జోల విజయ్, రాము తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటి కలెక్టర్‌గా పోస్టింగ్ దక్కించుకున్న వీణను సన్మానిస్తున్న దృశ్యం

## గాంధీ ఆశయాలు అనుసరణీయం

### గాంధీ, శాస్త్రికి బిజెపి ఘన నివాళి

**నారాయణపేట టౌన్, అక్టోబరు 3 ప్రభాతవార్త :** జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలు అనుసరణీయం అని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ అన్నారు. గురువారం గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా బిజెపి నాయకులు జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్‌లో గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాందీ త్యాగం, సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్, నాయకులు జి.రఘువీర్ యాదవ్, శ్యామ్ సుందర్ గౌడ్, గోపాల్ యాదవ్, నక్క సత్యనారాయణ, హన్మంతు రావు, విజయ్ కుమార్ నవలే, తాజొద్దిన్, భీంశెన్ జోషి తదితరులు పాల్గొన్నారు.



గాంధీజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

## మెడికల్ సీటు సాధించిన విద్యార్థి సిరికి సన్మానం

**ఉప్పునుంతల, అక్టోబరు 3 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన డాక్టర్ పొట్టల వెంకటేష్ కుమార్తె సిరి వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజ్‌లో ఎంబీబీఎస్ సీటు సంపాదించి అడ్మిషన్ పొందిన సందర్భంగా వెంకటేష్ బాల్య మిత్రులు సిరి ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, స్నేహితులు పాల్గొని సిరికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సిరి కృషి, పట్టుదల వల్లే ఈ విజయాన్ని సాధించగలిగిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా ఎదిగి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షి ంచారు. విద్యారంగంలో ఇలాంటి విజయాలు యువతకు స్ఫూర్తినిస్తాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సిరికి పూలమాలతో, శాలువాతో ఘన సన్మానం చేసి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు బిల్ల కంటి లక్ష్మీ ్రకాంత్, ఎండి నజీర్, శంకర్, సాయి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



సిరిని సన్మానిస్తున్న డా. వెంకటేష్ బాల్య మిత్రులు

## డిప్యూటీ కలెక్టర్‌ను అభినందించిన నాయకులు

**నారాయణపేట టౌన్, అక్టోబరు 3 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన ఆర్టీసి కంట్రోలర్ శ్రీనివాస్, వసుంధర దంపతుల కూతురు వీణకు గ్రూప్ 1లో డిప్యూటీ కలెక్టర్‌గా పోస్టింగ్ దక్కడంతో శుక్రవారం మాజీ కౌన్సిలర్ సిద్ది విశాలాక్షి నివాసంలో బిజెపి నాయకులు అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. బిజెపి సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ శాలువా కప్పి సన్మానించి మిఠాయి తినిపించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు, డా. అర్చన, సిద్ది అభిరామ్, ఎస్.వినయ్, ఎస్.విద్యా తదితరులు పాల్గొన్నారు.



# హైకోర్టు తీర్పుపై రాజకీయ పార్టీల ఫోకస్

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై 8న హైకోర్టులో తీర్పు. హైకోర్టు తీర్పు ఎలా ఉండబోతుందో

### 8 వరకు పోటి చేసే అభ్యర్థులు ఎదురుచూపులు

**ఇటిక్యాల అక్టోబర్ 3, ప్రభాతవార్త;** స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 రిజర్వేషన్లను కల్పిస్తూ ప్రత్యేక జీవో జారీ చేసి గత నెల 25వ తేదీన ఎన్నికల షెడ్యూల్ ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. దీంతో ప్రభుత్వం ఇచ్చిన జీవో చెల్లదు అంటూ కొందరు హైకోర్టుకు వెళ్లి పిటీషన్ వేయగా ఈనెల 8వ తేదీకి హైకోర్టు తీర్పు వాయిదా వేసింది. కాగా ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేయగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇప్పటికే గ్రామాలలో, మండలాలకు జెడ్పిటిసి, ఎంపీటీసీ,సర్పంచులు, వార్డ్ మెంబర్లకు ఆయా కేటగిరీల వారీగా రిజర్వేషన్లు ఖరారు చెయ్యగా ఎన్నికలు జరిపించేందుకు షెడ్యూల్ కూడా విడుదల చేసి నామినేషన్లు. విత్ డ్రా. ఎన్నికల తేదీ ఫలితాల తేదీలు కూడా ఎన్నికల కమిషన్ ప్రకటించింది. కానీ 42 శాతం బిసి రిజర్వేషన్లపై 8వ తేదీ హైకోర్టులో తీర్పు ఏ విధంగా వస్తుందో.. జీవో నిలబడుతుందో లేదో తీర్పు ఎలా వస్తుందోనని. గ్రామలలో ఆయా రాజకీయ పార్టీలు రిజర్వేషన్లు ప్రకటించిన కూడా పోటీ చేసే అభ్యర్థులు ఇంకా షెడ్యూల్ విడుదల చేసి 5 రోజులు అవుతున్న ముందుకు రాకపోవడం అలాగే ఎన్నికల సందడి వాతావరణం కూడా గ్రామాలలో కనిపించడం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రభుత్వం చట్టబద్ధంగా చేయకుండా కేవలం ప్రత్యేక జీవో తీసుకురావడంతో హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వస్తుందో. వ్యతిరేకంగా వస్తుందోనని రాజకీయ పార్టీలు పోటీ చేసే అభ్యర్థులు కోర్టు తీర్పు కోసం ఎదురుచూస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలంటే హైకోర్టు తీర్పు ప్రకారమే ముందుకు వెళ్లే అవకాశం ఎక్కువగా కనిపిస్తున్నాయి. అప్పుడే స్థానిక సంస్థల ఎన్నికలపై ఇటు ప్రభుత్వం అటు రాజకీయ పార్టీలు మరోవైపు అభ్యర్థులు పదవులకు పోటీ చేసేందుకు ఆసక్తి చూపనున్నారు. అయితే గత బి ఆర్.ఎస్ ప్రభుత్వంలో 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం బీసీలకు 23 శాతం. ఎస్సీలకు 18 శాతం. ఎస్టీలకు 9 శాతం మొత్తం కలిపి 50 రిజర్వేషన్ మించకుండా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించిన సంగతి తెలిసిందే.



శివనంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం

## నేడు ఆత్మకూర్ జడ్పిటిసి అభ్యర్థి ఎంపికపై ప్రత్యేక సమావేశం

### హాజరుకానున్న రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి

**ఆత్మకూర్ అక్టోబర్ 3, ప్రభాతవార్త;** త్వరలో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయనే ప్రచారం రూపొందుకుంటున్న నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఆయా మండలాలకు సంబంధించి మక్తల్ నియోజకవర్గం లో అభ్యర్థుల ఎంపికపై ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగానే మక్తల్ నియోజకవర్గం లోని ప్రధాన మండలమైన ఆత్మకూరు మండల జడ్పిటిసి అభ్యర్థి ఎంపికకు సంబంధించి శనివారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అభ్యర్థి ఎంపికపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లుగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి హాజరుకానున్నట్లుగా ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ ప్రభాతవార్తకు తెలిపారు. ఈనెల 8 తరువాత స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పూర్తి వివరాలు రానున్న నేపథ్యంలో ప్రధానుగుణంగానే అభ్యర్థుల ఎంపికకు అధికార కాంగ్రెస్ పార్టీ ఇప్పటినుంచి ముమ్మరంగా చర్యలు తీసుకుంటున్నట్లుగా ఆయన తెలిపారు. ఆత్మకూరు మండల జడ్పిటిసి అభ్యర్థి ఎంపికకు సంబంధించి మండలంలోని దేవరపల్లి గ్రామానికి చెందిన మక్తల్ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు తులసి రాజు యాదవ్ ప్రధాన పోటీదారుగా ఇప్పటివరకు ప్రచారం కొనసాగినప్పటికీ ఆయనకు ముగ్గురు పిల్లలు కలిగి ఉన్న నేపథ్యంలో పార్టీ టికెట్ నిరాకరించవచ్చని ప్రచారం జ్వరంతోవడంతో జడ్పిటిసి అభ్యర్థి ఎంపిక కోసం కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరికి ప్రధానంగా మండలంలోని ఆ నలుగురు గా పేరు సంపాదించుకున్న వ్యక్తుల్లో మరొకరు పరమేష్ ఇప్పటివరకు ఆత్మకూరు మండల ఎంపీపీగా పోటీపడుతున్నారు అంటూ ప్రచారం జరిగినప్పటికీ ప్రస్తుతం తులసిరాజు యాదవ్ కు ముగ్గురు పిల్లలు కలిగి ఉన్నారని నేపథ్యంలో టికెట్ నిరాకరించిన నేపథ్యంలో పరమేశ్ ప్రధాన పోటీదారుగా బరిలో దిగి అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ఇదిలా ఉండగా మండలంలోని మూలమల్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జెడ్పిటిసి అభ్యర్థిగా అధికార కాంగ్రెస్ పార్టీ బరిలో నిలిచేందుకు తన వంతు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లుగా తెలిసింది. ఏది ఏమైనప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయో లేదో అనే మీమాంసలో కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తర్జనభర్జన పడుతున్న నేపథ్యంలో మరోపక్క మాత్రం అభ్యర్థుల ఎంపికపై ప్రత్యేక దృష్టి సారించి పార్టీ గెలుపు కోసం ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలని రాష్ట్ర మంత్రి వాకిడి శ్రీహరి సూచించినట్లుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరమేష్ ఆత్మకూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు ప్రభాతవార్తకు వివరించారు. అంతేకాకుండా నామినేటెడ్ పదవులకు సంబంధించి ఇప్పటికే ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన రహమతుల్లా, మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్ల ఎంపికలో ఇప్పటికే సమాలోచనలు ముమ్మరంగా చేస్తున్నట్లుగా తెలిసింది. శనివారం జరగనున్న కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక సమావేశంలో ఆత్మకూరు మండలం ఎంపీపీ, జెడ్పిటిసి అభ్యర్థుల ఎంపికపై చర్చలు కొలిక్కిరానున్నట్లుగా సమాచారం.

## యువత దేశ రాజకీయాల్లో భాగస్వామ్యం కావాలి

### కొండేరులో 50 మంది యువత బిజెపి పార్టీలో చేరిక

**ఇటిక్యాల అక్టోబర్ 3, ప్రభాతవార్త;** యువత దేశ రాజకీయాల్లోకి దేశం ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న పథకాలను ప్రజల్లోకి మరింత తీసుకెళ్లాలని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు అన్నారు. ఎర్రవల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు జగదీశ్ రెడ్డి ఆధ్వర్యంలో కొండేరు గ్రామాలకు చెందిన 50 మంది యువకులు బిజెపి పార్టీలోకి చేరగా వారికి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు రామాంజనేయులు. పార్టీ ప్రధాన కార్యదర్శి కేకే రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ..కేంద్రంలో నరేంద్ర మోడీ పాలన చూసి కొండేరు గ్రామంలోని యువత బిజెపి పార్టీలో చేరడం జరిగిందని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అభివృద్ధి పథకాలు. గ్రామాల అభివృద్ధి. అలాగే పేద మధ్య తరగతి కుటుంబాల వార్షిక ఆదాయం 12 లక్షల రూపాయలు సంపాదించే వారికి టాక్స్ మినహాయింపు వస్తువులపై జిఎస్టి ధరలు తగ్గించడం వలన ప్రతి కుటుంబానికి ప్రయోజనం కలుగుతుందని మెడికల్.వాహనాల కొనుగోలు. ఎలక్ట్రానిక్ వస్తువులు. కిరాణం. మరియు రైతుల పెస్టిసైడ్ మందులు. మరియు నిత్యవసర సరుకుల కొనుగోలు పై ప్రజలకు ధరలు తగ్గాయన్నారు. అలాగే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించి పార్టీ ప్రకటించిన అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, విజయ్, మహేష్, పరుశరాం, నరేష్, రాముడు, బీసన్న, వెంకట్రామిరెడ్డి, యాదగిరి, నరేష్, శివ, మద్దిలేటి విజయ్ బీమేష్, మునివర్ధన్, రాజు, వీరేష్ గౌడ్, పవన్, సురేష్, రామకృష్ణ, మధు తదితరులు పాల్గొన్నారు.



కొండేరులో జిల్లా పార్టీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరిన యువత

## ఉప్పునుంతల ఘనంగా గాంధీ జయంతి

**ఉప్పునుంతల, అక్టోబరు 3 ప్రభాతవార్త :** గాంధీ జయంతి సందర్భంగా మండలంలో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గురువారం మండలంలోని అన్ని గ్రామాలలో గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల ఆర్య వైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో పెట్రోల్ పంపు సమీపంలో గాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాపిశెట్టి బాల చంద్రయ్య, పాపిశెట్టి కుమారస్వామి, బంధం మనోహర్, దాచేపల్లి సాయిరాం గుప్తా, బంధం కర్ణాకర్, బంధం బాలకృష్ణ, బుసెట్టి శ్రీనివాసులు, పాపిశెట్టి కిషన్, పాపిశెట్టి మధు, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.

**వెల్టూర్‌లో....** మండలంలోని వెల్టూరు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండె మోని లింగమయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామక అధ్యక్షుడు పొన్నగంటి బాల్ రెడ్డి, విగ్నేష్ పూర్ మాజీ సర్పంచ్ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుషి రాజు మల్లయ్య, విశ్రాంతి ఉద్యోగి లింగమయ్య గౌడు, వెంకటేశు, ప్రదీప్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, బాల్ రెడ్డి, గుద్దటి బాలరాజు, యాదయ్య, సయ్యద్, సమ్మద్, ఈదయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**తహసీల్దార్ కార్యాలయంలో...** గాంధీ జయంతి సందర్భంగా గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద గాంధీ జయంతి వేడుకలు జరుపుకున్నారు. కార్యాలయం ముందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది ఆదిత్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.





వెల్టూరులో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

## ప్రజలు స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయాలి

**మూసాపేట, అక్టోబరు 3 ప్రభాతవార్త :** స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయడంతో పాటు అమ్మకాలు చేయాలని స్వదేశీ జాగరణ మంచ్ దేవరకద్ర నియోజకవర్గ సంయోజక్ గుజ్జుల గణేష్ నాయుడు కోరారు. మూసాపేట మండలం వేముల గ్రామంలో స్వదేశీ జాగరణ మంచ్ ప్రచార బ్యానర్ కట్టించి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్ర మాలపై విస్తృత స్థాయిలో చర్చించారు. వేముల ప్రభాకర్ రెడ్డి స్వదేశీ జాగరణ మంచ్ పాలమూరు విభాగ కన్వీనర్ మాట్లాడుతూ.. దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసి ట్రంప్ టారిఫ్ లకు సమాధానమివ్వాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యా ప్తంగాఆర్థిక, రాజకీయ అనిశ్చితులు పెరుగుతున్న ఈ కాలంలో... వ్యాపార మార్గాలు, చెల్లింపు విధానాలు, కరెన్సీలు ఆయుధాలుగా మారుతున్నాయన్నారు. అమెరికా, పాశ్చాత్య దేశాలు రక్షణాత్మక విధానాలు అవలంబిస్తూ అధిక పన్ను లు, అన్యాయ పూర్వక అడ్డంకులతో ప్రపంచ ఎగుమతులను అడ్డుకుంటున్నాయన్నారు. చైనా వంటి దేశాలు అధిక ఉత్పత్తి సామర్థ్యాన్ని ఉపయోగించి అతి తక్కువ ధరలో, నాసిరకం వస్తువు లను డంప్ చేస్తూ, బలహీనపరుస్తున్నాయని, స్వదేశీ ఆచరణనే మన జాతీయ ప్రయోజనాలను కాపాడే ప్రధాన ఆయుధమన్నారు. ఈ కార్యక్రమంలో వేముల గ్రామస్తులు, స్వదేశీ జాగరణ మంచు మహబూబ్‌నగర్ జిల్లా కన్వీనర్ తిరుపతి, ప్రభాకర్ రెడ్డి, స్వదేశీ జాగరణ మంచు దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ వృద్ధుల గణేష్ నాయుడు, మూసాపేట భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు తాటికొండ నరసింహులు, ఆంజనేయులు, సంజీవరెడ్డి, చెన్నారెడ్డి, రాములు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గుజ్జుల గణేష్ నాయుడు

### ఆర్ఎస్ఎస్ స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తి



దసరా ఉత్సవాలను నిర్వహించుకుంటున్న ఆర్ఎస్ఎస్ నాయకులు

**ధన్వాడ, అక్టోబరు 3 ప్రభాతవార్త :** ధన్వాడ మండలం పాత పల్లి గ్రామంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)కీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాతపల్లి గ్రామంలో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా మురళీధర్ రావు పాల్గొని ప్రసం గించారు. అలాగే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకర్తలు, ఎస్.తిరుమలేష్, వై.కురుమూర్తి, ఎస్.తిరుపతి, దండు రవి. యాంకె నరసింహ, డి.సంతోష్ తదితర యువకులు గ్రామ ప్రముఖులు పాల్గొని ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించారు.

### శ్రీశ్రీశ్రీ అంబా భవాని ఆలయంలో ఘనంగా దసరా వేడుకలు



ఆలయంలో శమిపూజ నిర్వహిస్తున్న దృశ్యం

**ధన్వాడ, అక్టోబరు 3 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ధన్వాడలో శ్రీశ్రీశ్రీ అంబా భవాని ఆలయంలో దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు రాజరాజేశ్వరి దేవి మాతగా దర్శనమిచ్చారు. అదేవిధంగా ఆలయ ఆవరణలో జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు అతిథిలకు శాలువాలతో సత్కరించారు. దసరా వేడుకల విశిష్టతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా గాంధీ జయంతి



గాంధీ జయంతి నిర్వహిస్తున్న దృశ్యం

**ధన్వాడ, అక్టోబరు 3 ప్రభాతవార్త :** ధన్వాడ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలోని మహాత్మ జ్యోతిరావు పూలే విద్యాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ ఆయన సేవలను కొనియాడుతూ స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నీరటి రాఘవేందర్ నాయుడు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జడల బాలరాజు, ఇర్ఫాన్ ఖాసిం, జావిద్ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

### ఉప్పునుంతలలో శమీ పూజ..



ఉప్పునుంతలలో శమీ పూజకు హాజరైన గ్రామస్తులు

**ఉప్పునుంతల, అక్టోబరు 3 ప్రభాతవార్త :** దేవి శరన్న నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా ముగింపు రోజైనా గురువారం దశమి నాడు విజయదశమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల ప్రజలు వేకువజామున ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. సాయంత్రం వేళల్లో గ్రామాలలో శమీ పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన ఉప్పునుంతలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మండల సముదాయం ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజకు గ్రామస్తులు తోపాటు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### కారు బోల్తా పడి యువకుడి మృతి

**ఖిల్లా గణపురం అక్టోబర్ 3, ప్రభాతవార్త;** ప్రమాదవశాత్తు కారు బోల్తా పడి యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం బిజినేపల్లి మండలం గౌరారం తాండ గ్రామానికి చెందిన కేతావత్ సురేష్ ఈ నెల రెండవ తేదీన సాయంత్రం నాలుగు గంటల సమయంలో తన సొంత కారు తీసుకుని స్నేహితుల ఊరు తిమ్మాయపల్లి తండా గ్రామం వెళ్లాడని తిరిగి సాయంత్రం 7:45 నిమిషముల సమయంలో మార్గ మధ్యంలో వస్తుండగా ఖిల్లా గణపురం శివారులో గల షాపూర్ స్టేజి దగ్గర అతివేగంగా వెళుతూ కారు అదుపుకావకపో వడంతో రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీ కొట్టి తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపాడు.



## మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ఎంతో సంతోషకరం

**- ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు**

**కల్వకుర్తి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ చూపిన అడుగుజాడల్లో నడుద్దామని ఆర్యవైశ్య మహసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు. మహాత్ముడి గాంధీ జయంతిని పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్, బస్టాండ్, మార్కెట్‌యార్డ్, గ్రామ పంచాయతీ, వాసవీక్లబ్ భవనంలో గాంధీ విగ్రహాలకు గాంధీ జయంతి సందర్భంగా కల్వకుర్తి ఆర్యవైశ్య సంఘం, వాసవీక్లబ్, కేసీజీఎఫ్, వనితాక్లబ్, అవోపా ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. వాసవీక్లబ్, వనితాక్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దవాఖానాలో పండ్ల పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ కల్మీచర్ల రమేష్, ఆర్యవైశ్య మహసభ నాయకులు శివ జగదీశ్వర్, చిగుళ్లపల్లి శ్రీధర్, మిర్యాల రాజయ్య, వెల్దండ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, సంఘం నాయకులు సంబు ముత్యాలు, గందె రవి, కంది ప్రవీణ్, గుబ్బ కిషన్, నితిన్, పూరి వజ్రాలింగం, పూరి శివ, జూలూరి కుమార స్వామి, తదితరులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## పెట్రోల్ పంపును ప్రారంభించిన ఎమ్మెల్యే

**భూత్పూర్, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం వెల్కిచర్ల గ్రామంలో హిందూస్తాన్ పెట్రోలియం వారి హెచ్‌పి పెట్రోల్ పంప్‌ను దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధూసూధన్‌రెడ్డి(జీఎంఆర్) విజయదశమి రోజున ప్రారంభించారు. కొత్తమొల్గరలో నూతనంగా ఏర్పాటు చేసిన మణికంఠ హోటేల్‌ను ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి, పార్టీ మండల ప్రధానకార్యదర్శి లిక్కి విజయ్‌గౌడ్, మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరియా నాయక్, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మొల్గర రావులపల్లి నర్సింహులు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందడి నర్సింహ్మారెడ్డిలతో పాటు పార్టీ ఇతర నాయకులు బోరింగ్ నర్సింహులు, మాసగౌడ్, ఎర్రవాపు నర్సింహులు, వెంకటేష్, కిట్టురెడ్డి, టీవీరెడ్డి, వడ్డె శ్రీనివాసులు, తమన్నగౌడ్, దెంది లక్ష్మీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.



వెల్కిచర్లలో పెట్రోల్ పంపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## పాలీ క్లినిక్‌ని ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే

**దేవరకద్ర, అక్టోబరు 3 ప్రభాతవార్త:** దేవరకద్ర మండల కేంద్రంలో శాశ్వతాయ ఆర్తోపెడిక్ పాలీ క్లినిక్‌ను దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. గురువారం దేవరకద్ర మండల కేంద్రంలో శాశ్వతాయ ఆర్థోపెడిక్ పాలి క్లినిక్, ఎస్ఎల్ఎన్ కిచెన్ అండ్ రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాశ్వతాయ ఆర్థోపెడిక్ నిర్వాహకులు, మాజీ జెడ్పిటిసి లక్ష్మీ ్మకాంత్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఫారూక్ అలీ, వీడియో గ్రాఫర్ అధ్యక్షులు, నరసింహారెడ్డి, నాగయ్య శెట్టి, కొండా శ్రీనివాస్ రెడ్డి, చంద్రమౌళి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి పుష్పాలంకరణ

**పూజలో పాల్గొన్న నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ**

**కల్వకుర్తి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం విజయదశమి సందర్భంగా అమ్మవారికి పుష్పాలంకరణ నిర్వహించారు. ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు వాస శేఖర్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు గందె రవి, వెల్దండ ఆర్యవైశ్య మహసభ అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, పీఆర్ఓ మిర్యాల రాజయ్యతో పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా విజయదశమి పర్వదిన వేడుకలు..

**వెల్దండ, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలు తండాలలో విజయదశమి దసరా పర్వదిన వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ ఇళ్లల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు బతుకమ్మ ఆడి చెరువులలో వదిలారు. ప్రజలు నూతన వస్త్రాలు ధరించి గ్రామపంచాయతీ కార్యాలయం నుండి పోలీస్‌స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన జమ్మి చెట్టు వద్దకు డబ్బులు మేళాల మధ్య అక్కడికి చేరుకొని పురోహితులు భాస్కర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జమ్మి చెట్టును దర్శించుకొని ఒకరికి ఒకరు ఆలాయి బలాయి తీసుకున్నారు. తమ తమ నివాసాలకు చేరుకొని తమ పెద్దల ఆశీర్వాదం పొందారు. కార్యక్రమంలో వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, యెన్నం కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి చిందం కృష్ణయ్య, జంగిలి నిరంజన్, నక్కరకంటి శ్రీనివాసులు, తాటికొండ కృష్ణారెడ్డి, తంబాలు యాదవ్, లింగం ముదిరాజ్, ఎర్ర శ్రీను ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, పుల్లయ్యతో పాటు తదితరులు ఉన్నారు.



జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**వెల్దండ, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ మహాత్మా గాంధీ చిత్రపటంతో పాటు లాలుబహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా జడ్పీహెచ్ పాఠశాలలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో శాంతియుతంగా అహింస మార్గాన్ని ఎంచుకొని దేశ ప్రజలందరూ ఏకతాటి పైకి తీసుకొచ్చి స్వాతంత్ర్య సాధించిన మహనీయులని వారిని ఎల్లప్పుడు స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, ఆర్యవైశ్య సంఘ మండల అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, నాయకులు పూరి వజ్రలింగం, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కుర్మిద్ద యాదగిరి, తాటికొండ కృష్ణారెడ్డి, ఎండి రషీద్, కుమారస్వామి, రాజయ్య, మల్లేష్, శ్రీనివాసులు, భరత్‌గౌడ్, కిష్టాలు, బాబా, రఘుగౌడు, తదితరులు ఉన్నారు.

## గాంధీజీకి ఘన నివాళి

**మహబూబ్‌నగర్, అక్టోబరు 3 ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మా గాంధీ 156వ జయంతి వేడుకలు గురువారం పిఆర్టియు టీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహబూబ్‌నగర్‌లోని యంజి రోడ్ హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహానికి పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షులుమదన్ మోహన్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు బుచ్చారెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ సిద్ధంతాలు, ఆశయాలను అందరూ ఆచరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్, కృష్ణ, వివిధ మండలాల బాధ్యులు అక్తర్ అహ్మద్, శ్రీకాంత్ యాదవ్, రాఘవేందర్, నాయకులు బి.ఆర్. రవి కుమార్, రాజశేఖర్ రావు, అబ్దుల్ రబ్, నదీమ్, ఖల్నీ , యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి రోజు జోరుగా కల్తీ కల్లు విక్రయాలు

**ధన్వాడ, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ధన్వాడలో గాంధీ జయంతి తదితర సెలవురోజుల్లో ముందు రోజే నుంచి ఆప్కారి శాఖ సంబంధించిన వారికి సమాచారం తెలుపుతుంది. కానీ గాంధీ జయంతి సెలవు దినంలో కూడా మండల కేంద్రంలో కల్లు అమ్మకాలు జోరుగా జరిగాయి. గ్రామాలలో పొద్దంతా పనిచేసి సంపాదించిన సొమ్మును కలు తాగుతూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు గ్రామాలలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహించడంలో కుటుంబాలు పెడదారి పడుతున్నవి. ఇప్పటికైనా ఆప్కారి శాఖ గ్రామాలలో అనుమతులు లేని కలు కంపండ్ల పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అంబరాన్నంటిన దసరా సంబరాలు

**డాక్టర్ బిఆర్ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ లో జమ్మి పూజ, రావణ దహనంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ..**

**బాణసంచాతో ప్రజలకు వినోదం..**

**వచ్చే సంవత్సరం మరింత భవ్యంగా దసరా ఉత్సవాలు నిర్వహిస్తాం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**

**భారీ ఎత్తున హాజరైన ప్రజలు**

**పాల్గొన్న జిల్లా ఎస్పీ డి. జానకి**



జడ్చర్లలో దసరా ఉత్సవాల్లో భాగంగా జమ్మిచెట్టుకు పూజ చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**జడ్చర్ల, అక్టోబరు 3 ప్రభాతవార్త :** దసరా పండుగ శుభ సందర్భంగా ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారంతో జడ్చర్ల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్‌లో ఘనంగా దసరా ఉత్సవాలు నిర్వహించారు. ఈ వేడుకలకు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరై, జమ్మి పూజ నిర్వహించి, రావణ దహనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూదసరా పండుగకు 10 రోజుల ముందుగానే పట్టణం మొత్తం పండగ వాతావరణం నెలకొనేలా ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణను స్వంత నిధులతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలందరితో పండగ ఉత్సాహాన్ని పంచుకోవాలనే ఉద్దేశంతో ఈసారి బిఆర్ ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో బాణసంచా ప్రదర్శనతో పాటు రావణ దహనాన్ని ఘనంగా నిర్వహించామన్నారు. ఇది కేవలం ఆరంభమేనని, వచ్చే సంవత్సరం మరింత భవ్యంగా, పెద్ద ఎత్తున దసరా ఉత్సవాలను ప్రజల సహకారంతో నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అలాగే జడ్చర్ల నియోజకవర్గ ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖశాంతులతో, సంతోషంగా జీవించాలని ఆకాంక్షి స్తూ, పండుగలో పాల్గొన్న ప్రజలకు, సహకరించిన మున్సిపల్ సిబ్బందికి, పోలీస్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. జానకి, మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నర్సింహులు, స్థానిక కౌన్సిలర్లు, అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## గుడేబల్లూరులో భక్తిశ్రద్ధలతో దుర్గాదేవి నిమజ్జనం

**ఎస్ఎస్ఎల్వి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా దుర్గా దేవి శోభాయాత్ర**

**కృష్ణ, అక్టోబరు 3 ప్రభాతవార్త:** శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా కృష్ణ మండలం గుడేబల్లూరు గ్రామంలో బోయినిగేరి కాలనీ మండపంలో ఎస్ఎస్ఎల్వి యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గాదేవి విగ్రహ నిమజ్జనం దసరా పండుగ రోజు గురువారం నేత్రపర్వంగా కొనసాగింది. దుర్గామాతను సాధారణంగా తొమ్మిది రోజులు ప్రతిష్టించి ఒక్కో రోజు ఒక్కో అవతారంలో పూజించడం హిందువుల సాంప్రదాయం, భక్తులు దీన్ని నవరాత్రి అని పిలుస్తారు. కొన్ని సందర్భాల్లో తిథి, వృద్ధి కారణంతో 11 రోజులు కూడా జరిపే సందర్భం ఉంటుంది. ఈ పదకొండు రోజులు భక్తులు మండపంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రత్యేక వాహనంలో వేపాకు, నిమ్మకాయలు, పూలతో అలంకరించిన విగ్రహాన్ని ట్రాలీలో ఉంచి శోభయాత్ర నిర్వహించగా, మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. యువత కాషాయ ధ్వజాలతో కేరింతలు కొడుతూ, పలకలకోలు వేస్తూ ముందుకు సాగారు. భక్తులు ఉత్సాహంతో భజనలు చేస్తూ శోభయాత్రలో పాల్గొనగా మహిళలు మంగళహారతులు, పాటలు నృత్యాలతో వీడ్కోలు పలికారు. అనంతరం కృష్ణా నదిలో నిమర్జనం చేశారు. శోభయాత్ర సందర్భంగా గ్రామపెద్దలు పటిష్ట బందోబస్తుతో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా శాంతియుతంగా నిర్వహించారు. ఈ శోభయాత్రలో యువతీ, యువకులు, గ్రామపెద్దలు, నాయకులు హిందూ సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



దుర్గామాత ను ఊరేగింపుగా తీసుకెళ్తున్న దృశ్యం

## పిఆర్‌టియు టిఎస్ జిల్లా బాధ్యుల సేవలు అభినందనీయం

**- రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు లయన్ అశ్విని చంద్రశేఖర్‌పి**

**ఆర్ టి యు టి ఎస్ జిల్లా బాధ్యులను ఆ యూనియన్ నాయకులు ఘనంగా సత్కరించారు.**

**మహబూబ్‌నగర్, అక్టోబరు3, ప్రభాతవార్త:** పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు గా జి.మదన్ మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి గా జి .సుధాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా వి.బుచ్చా రెడ్డి లు బాధ్యతలు స్వీకరించి దిగ్విజయంగా ఏడాది పాలనను పూర్తిచేసుకున్న సందర్భంగా ఆదివారం మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్‌అశ్విని చంద్రశేఖర్‌తో పాటు పలువురు జిల్లా, మండల నాయకులు శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ లోకానికి పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా నాయకత్వం అందిస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. ఇటు మండల అటు రాష్ట్ర నాయకుల సమన్వయంతో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి సమిష్టిగా చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ముఖ్యంగా సి పీ ఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహించిన ఆందోళన కార్యక్రమాలు విజయవంతం చేయడంలో జిల్లా నాయకత్వం ఎనలేని కృషి చేసిందని పేర్కొన్నారు. కాగా సన్మాన గ్రహీత లైనా పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు బుచ్చారెడ్డి లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమానికి మరింతగా కృషి చేస్తామని అన్నారు. ఉపాధ్యాయుల ఉన్నతికి , యూనియన్ పటిష్టతకు సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్, కృష్ణ సాగర్, మహబూబ్ నగర్ అర్బన్ అధ్యక్షులు అత్తార్ అహ్మద్, దేవరకద్ర, కోయిల కొండ మండలాల ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్ యాదవ్, తిరుమల రాఘవేందర్, బి.ఆర్.రవి కుమార్, రాజశేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అశ్విని చంద్రశేఖర్

## కౌకుంట్ల మండల కేంద్రంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

**దేవరకద్ర, అక్టోబరు 3 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రంలో శ్రీ దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి. ప్రతిరోజు పూజా కార్యక్రమంలో ఉదయం పూట గణపతి పూజ, శ్రీ దుర్గాదేవి పూజ, నవగ్రహ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా గణపతి హోమము నవగ్రహ హోమము ,శ్రీదేవి హోమము తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రతిరోజు సాయంకాల పూజాలో కుంకుమార్చన, శ్రీ దుర్గా దేవికి విశేష మహా మంగళహారతి పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిని దసరా పండుగ రోజు గ్రామ పురవీధులలో భాజ బజంత్రీలు బొడ్డెమ్మలు కోలాటాలు బతుకమ్మ పాటలతో అమ్మవారిని ఊరేగించి కృష్ణానది తీరంలో నిమజ్జనం చేశారు. శ్రీ దుర్గా దేవి నవరాత్రి పూజా కార్యక్రమాలు గోపన్ పల్లి మఠం సురేష్ స్వామి, రాచాల చంద్రశేఖర్ స్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పూజ నిర్వహించారు. ప్రతి రోజు రాత్రికి చెన్నకేశవ స్వామి భజన మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ స్వప్న కిషన్ రావు, నాయకులు తుమ్మల శేఖర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కిష్టన్న, నరేష్, ఆంజనేయులు, కురువ రవి, కేబిఆర్ గౌడ్, చెన్నకేశవ స్వామి భజన మండలి సభ్యులు, గ్రామ మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారి ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

## కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలి

**స్థానిక సంస్థల ఎన్నికలపై మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సమీక్ష**

**ఇటిక్యాల అక్టోబర్ 3, ప్రభాతవార్త ;** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సమీక్ష సమావేశంలో వెల్లడించారు. శుక్రవారం ఎర్రవల్లి, ఇటిక్యాల మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు సమీక్ష సమావేశం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు కలిసి సమిష్టిగా పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన వ్యక్తికి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి మండల అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, ఇటిక్యాల మండల అధ్యక్షుడు రుక్మానందరెడ్డి , అల్లంపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు దొడ్డప్ప, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్, లక్ష్మీనారాయణ రెడ్డి, జోగుల రవి, జయ చంద్రారెడ్డి, పోతురాజు సోమనాద్రి, మధు నాయుడు, ప్రభాకర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, తిరుపతి రెడ్డి, శాంతన్న, అయా గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

## సీఎంకు దసరా శుభాకాంక్షలు

**ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ**

**కల్వకుర్తి, అక్టోబర్ 3 ప్రభాత వార్త:** సీఎం ఎనుముల రేవంత రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలో దసరా పండుగ పర్వదిన వేడుకలకు విచ్చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిని ఆర్యవైశ్య మహసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ కలిసి దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. సీఎంను కలిసిన వారిలో మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్‌కుమార్, యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ వంగూరు మండల అధ్యక్షులు మేడిశెట్టి సురేష్, కాంగ్రెస్ నాయకులు గోళి సురేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



## కలెక్టర్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్, అక్టోబరు3, ప్రభాతవార్త:** దసరా పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## డీఎస్పీకి ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పరామర్శ

**జడ్చర్ల, అక్టోబరు3, ప్రభాతవార్త:** గంగాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన డి.ఎస్.పీ వెంకటేశ్వర్లు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఎస్వీఎస్ హాస్పిటల్‌లో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన డి.ఎస్.పీ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రమాదంలో గాయపడిన గన్‌మాన్ మరియు డ్రైవర్‌ను కూడా ఎమ్మెల్యే కలిసి ధైర్యం చెప్పారు. వీరందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన వైద్య సదుపాయాలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి నిర్వహణకు ఎమ్మెల్యే సూచించారు.

## భార్యను దారుణంగా హతమార్చిన భర్త

**మక్తల్‌టౌన్, అక్టోబరు3 ప్రభాతవార్త:** మక్తల్ మండలంలో సత్యారం గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి భార్యను కత్తితో దారుణంగా నరికి పరారయ్యారు. వ్యవసాయ పొలంలో పనిచేస్తూ ఉండగా కృష్ణారెడ్డి తన భార్యవినోద(33)ను కత్తితో చేయినరికి కడుపులో పొడిచి దారుణంగా హతమార్చి పరారయ్యారు. ఈ హత్యకు కుటుంబ కలహాలే కారణమని స్థానికులు అంటున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలియజేశారు.

## స్వచ్ఛతాన్ 2025లో వెండి పతకం

**సాధించిన అథ్లెట్ లింగన్న ప్రశంసించిన జిల్లా ఎస్పీ**

**మహబూబ్‌నగర్ అక్టోబరు 3 ప్రభాతవార్త:** విజయవాడలోని ఇంద్రగాంధీ మునిసిపల్ స్టేడియంలో స్వర్ణఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ఆధ్వర్యంలో స్వచ్ఛతాన్ 2025 10 కిలోమీటర్ల రేస్ నిర్వ హించారు. ఇందులో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా జిల్లా ఆ ర్మ్డ్ రిజర్వుడులోని ఏపీ ఆర్‌సి 182, ఎం. లింగన్న పాల్గొని అద్భుత ప్రతిభ కనబరచి వెండి పతకంతో పాటు రూ.10 వేల నగదు బహుమతి గెలుచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. జానకీ మాట్లాడుతూ మన జిల్లా పోలీస్ సిబ్బంది కేవలం విధి నిర్వహణలోనే కాకుండా, క్రీడలలో కూడా ప్రతిభ కనబరు స్తుండటం గర్వకారణం అన్నారు. ఎం.లింగన్న సాధించిన ఈ విజయంతో ఇతర సిబ్బందికి కూడా ప్రేరణ కలిగించేదిగా ఉంటుంది" అని పేర్కొన్నారు.




అథ్లెట్ లింగన్న

## వైద్యం కోసం ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**పెబ్బేరు, అక్టోబరు 3 ప్రభాతవార్త :** పెబ్బేరు మండల పరిధిలోని రాంపురం గ్రామానికి చెందిన కుమారి బుడగజంగం దీపిక తీవ్ర అనారోగ్యనికి గురైన సందర్భంగా వారి ఆర్థిక స్థితి గతులను మండల కాంగ్రెస్ నాయకులు సత్యానారాయణ రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. చిన్నారి మెరుగైన చికిత్స కోసం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి 1,50,000/(ఒక లక్ష యాభై వేలు) ఎల్ఓసి మంజూరు చేయించి, వనపర్తిలోని వారి నివాసంలో చిన్నారి కుటుంబ సభ్యులకు అందచేశారు. తమ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఎల్ ఓ సి మంజూరు చేసిన ఎమ్మెల్యేకి వారు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు సత్యానారాయణ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, భగవంతు నాయుడు, బాలరాజు యాదవ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విజయదశమి వేడుకలు

**నారాయణపేట టౌన్, అక్టోబరు 3 ప్రభాతవార్త :** విజయదశమి వేడుకలను గురువారం నారాయణపేట పట్టణం, పరిసర ప్రాంతాల ప్రజలు ఘనంగా జరుపు కున్నారు. జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి జమ్మి బంగారాన్ని ఒకరికి మరొకరు ఇచ్చుకుంటూ ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అంతకుముందు పలువురు మాట్లాడుతూ చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయమే విజయదశమి అన్నారు. వేడుకల్లో పట్టణ ప్రజలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి విరాళం

**వెల్దండ, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని పోతేపల్లి గ్రామానికి చెందిన గోడేటి వెంకటయ్య తన కూతురు, కొడుకు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సందర్భంగా దేవాలయ నిర్మాణానికి రూ.5వేలు విరాళంగా శుక్రవారం గ్రామ మాజీ సర్పంచ్ వావిళ్ళ వెంకటమ్మకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు శేఖర్ బాలరాజ్ చారి, వెంకటయ్య, యాదగిరి, సత్యనారాయణ, ఎల్లయ్య, మల్లేష్, అల్లాజితో ఉన్నారు.

## ఘనంగా దసరా పండగ వేడుకలు

**లింగాల, అక్టోబరు 3 ప్రభాతవార్త:** లింగాల మండలంలోని దసరా పండగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో అనవాయితీగా వస్తున్న సంప్రదాయం ప్రకారం పటేల్ కుటుంబం, ప్రజలు మేరమ్మ భవాని ఆలయం నుంచి ఊరేగింపుగా శ్రీ కోదండరామలయానికి చేరుకుని శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో కుల మతాలకు అతీతంగా ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి దసరా పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## మండలంలో ఘనంగా దసరా వేడుకలు



న్యాల్‌కల్‌లో దసరా వేడుకల్లో షిలంగంలో పాల్గొన్న గ్రామస్థులు

**న్యాల్‌కల్, అక్టోబరు 3, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం దసరా పర్వదినాన్ని ప్రజలు ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లిన వారు స్వగ్రామాలకు చేరుకోవడంతో గ్రామాల్లో సందడి కానవచ్చింది. దసరా పండగను పురస్కరించుకుని ఆయా గ్రామాల్లో సాయంత్రం గ్రామశివారులో ఏర్పాటు చేసిన జమ్మి మొక్కలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి బంగారు ఆకులు తీసుకుని బంధువులు, మిత్రులకు అందిస్తూ, పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇదిలా ఉండగా మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో దసరా పండగను బుధవారం జరుపుకున్నారు. గ్రామంలో గురువారం వచ్చేపండగను జరుపుకోకుండా ఒకరోజు ముందు జరుపుకోవడం గ్రామంలో ఆనవాయితీగా వస్తోంది.

## మండలంలో ఘనంగా దసరా మహోత్సవాలు



జమ్మి మొక్కలకు పూజలు చేస్తున్న కరణ్ గజేంద్రభారతి మహారాజ్

**సిర్గాపూర్, అక్టోబరు 3, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన సిర్గాపూర్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం దసరా పండగను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం గ్రామస్థులు నూతన వస్త్రాలు ధరించి సాయంత్రం సంప్రదాయబద్ధంగా గ్రామ శివారులోని శమీ(జమ్మి) మొక్కలకు పూజలు నిర్వహించి శమీ ఆకులను ఒకరికొకరు అందించుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల పరిధిలోని అంతర్గాంలో గజేంద్ర పీఠాధిపతి కరణ్ మహారాజ్ ఆధ్వర్యంలో దసరా వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

## పుల్‌కల్‌లో దసరా మహోత్సవాలు

**పుల్‌కల్/చౌటకూరు, అక్టోబరు 3, ప్రభాతవార్త:**
ఉమ్మడి పుల్‌కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం దసరా పండగను ప్రజలు ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. పండగను పురస్కరించుకుని ప్రజలు గ్రామాల శివారులో ఏర్పాటు చేసిన జమి మొక్కలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి జమ్మి ఆకులను ఒకరికి ఒకరు పంచుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పండగను పురస్కరించుకుని గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారంలేకుండా ఎస్ఐ విశ్వజన్ పోలీసు సిబ్బందితో గస్తీ నిర్వహించారు.

## మాజీ మంత్రిని కలిసిన మఠం భిక్షపతి



మాజీ మంత్రి హరీష్‌రావును కలిసిన మఠం భిక్షపతి

**పుల్‌కల్, అక్టోబరు 3, ప్రభాతవార్త:**
రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు మఠం భిక్షపతి శుక్రవారం మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావును హైద్రాబాద్‌లోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందించి పండగ శుభాక్షాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటీసి సభ్యులు ఖాదిరాబాద్ రమేష్, కప్పాటి శ్రీనివాస్, నగేష్‌గౌడ్, అర్షద్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా దసరా వేడుకలు-జమ్మి మొక్కలకు పూజలు



రావణాసురుడి దిష్టిబొమ్మను దగ్ధంచేస్తున్న దృశ్యం

**రామచంద్రాపురం, అక్టోబరు 3, ప్రభాతవార్త:**
దసరాపండగను రామచంద్రాపురం మండలంలోని ఆయా డివిజన్‌లలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. పండగను పురస్కరించుకుని ఐదు గుళ్ల పోచమ్మ, ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బాలవిహార్ పార్క్‌లో ఏర్పాటు చేసిన జమ్మి మొక్కలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి జమ్మి(బంగారం) ఆకులను తీసుకుని ఒకరికొకరు పంచుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దసరాపండగను పురస్కరించుకుని ప్రజలు సామూహికంగా బాజాభజంత్రీలతో పట్టణ శివారులో ఏర్పాటు చేసిన రావణ దిష్టిబొమ్మను దగ్ధంచేసి జైశ్రీరాం నినాదాలుచేస్తూ ప్రజలు పండగను పసందుగా జరుపుకున్నారు. కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటి సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో దసరా వేడుకలు, రావణ దహనకాండ కార్యక్రమాలు ఘనంగా జరుపుకున్నారు.

## రైతు లేనిదే రాజ్యం లేదు

**-రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న ఆత్మకమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి**

**గుమ్మడిదల, అక్టోబరు 3, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండలంలోని పటాన్‌చెరు నియోజకవర్గ ఆత్మకమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి రైతుబాధ్యతతోపాటు ప్రజాసేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. తన స్వస్థలమైన కొత్తపల్లి గ్రామంలోని తన వ్యవసాయక్షేత్రంలో టమాట పంటపొలంలో పురుగులు వ్యాపించకుండా ముందస్తు చర్యగా రసాయన పిచికారి చేశారు. రైతు కుటుంబం నుంచి జన్మించిన ఆయన వంశపారంపర్యంగా తండ్రి నుంచి వచ్చిన పొలంలో తను వ్యవసాయంచేస్తూ ఇటు ప్రజలకు సేవచేస్తూ తనదైన శైలిలో ప్రజల మన్నలను పొందుతున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నంపెట్టే రైతులే దేశానికి పట్టుకొమ్మలని అన్నారు. రైతుల కష్టాలను గుర్తించి రైతుల సమస్యలు, అవసరాలను ప్రభుత్వానికి చేరవేస్తానని అన్నారు. పంటను సంపదగా భావించి కాపాడు కోవాలని, ముందుతరాలకు ఆహారభద్రతను అందించాలని స్పష్టంచేశారు.

# న్యామతాబాద్‌లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

**-ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించిన ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు రామచందర్**



న్యామతాబాద్‌లో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**న్యాల్‌కల్, అక్టోబరు 3, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని న్యామతాబాద్‌లో శుక్రవారం ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మార్పీఎస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయుధాల రామచందర్ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆయుధాల రామచందర్, అబ్రహం మాదిగలు మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం ఎమ్మార్పీఎస్ గత 30 ఏళ్లుగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటంచేసి విజయంసాధించిన మాదిగజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నిలిచిపోయారని ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఉల్లాస్‌మాదిగ, నిర్మల్‌కుమార్‌మాదిగ, శాంకుమార్, నర్సింహారెడ్డి, గొల్ల శామ్, వడ్ల మొగులయ్య, సుక్కు, రూబెన్, సాలోమోను, రత్నమ్మ, కనకమ్మ, సంగప్ప, సంజీవ్, గంగమ్మ, జాషువా, శ్రీను, యోహాను, యేసు, పాంరావ్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా వేడుకల్లో మాజీ మంత్రి చంద్రశేఖర్



జహీరాబాద్ శివాలయంలో దసరా వేడుకల్లో మాజీ మంత్రి చంద్రశేఖర్

**జహీరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:**
విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని శ్రీకైలాసగిరి శివాలయంలో ఏర్పాటుచేసిన జమ్మి ఆకుల పూజా కార్యక్రమంలో మాజీ మంత్రి, నియొజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలకు మాజీమంత్రి జమ్మి ఆకులను (బంగారం)ను పంచుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కండెం నర్సింలు, మాజీ ఎంపిటిసి సభ్యులు అశోక్, నాయకులు మంకాల్ సుభాష్, హుగ్గెల్లి రాములు యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అర్షద్ అలీ, ఏయంసి డైరెక్టర్ శేఖర్, నాయకులు వంశీరాజ్, మోయిజ్, గౌస్, శాంసన్, జైరాజ్ ఆయూబ్ పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లు పెంపు హర్షణీయం..

**-కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు**



కార్యక్రమంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**గుమ్మడిదల, అక్టోబరు 3, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిల జనాభా లెక్కల ప్రకారం 42శాతం రిజర్వేషన్లు పెంచడం పట్ల కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు హర్షం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి జనాభా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లు లేకుండా చేశారని తాము అధికారంలోకి వస్తే బిసి కులగణనతోపాటు బిసి రిజర్వేషన్లు పెంచుతామని నాడు పిసిసి అధ్యక్షుడిగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కామారెడ్డి డిక్లరేషన్‌లో తెలిపారని గుర్తుచేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి అధికారంలోకి వచ్చిన వెంటనే బిసి కులగణన చేయడంతో పాటు బిసిలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు 42శాతానికి పెంచుతూ జీవో తీసుకురావడం బిసిల పట్ల కాంగ్రెస్‌పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఉన్న చిత్తశుద్ధిని అర్థంచేసుకోవాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధిస్తుందని అన్నారు.

## ఎమ్మెల్యేకు దసరా శుభాకాంక్షలు



ఎమ్మెల్యే మాణిక్‌రావుకు దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న శివకుమార్

**జహీరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:**
పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావుకు నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు కలుసుకుని పండగ శుభాకాంక్షలు తెలిపారు. డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు, సొసైటీ చైర్మన్‌లు, డైరెక్టర్లు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్, మాజీ డైరెక్టర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ జడ్పిటిసి సభ్యులు, మాజీ ఎంపిపి అధ్యక్షులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఉపసర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొని ఎమ్మెల్యేకు, తోటి నాయకులకు దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా నియోజకవర్గంలో దసరా వేడుకలు

**-జమ్మి ఆకులకు పూజలు చేసిన ఎమ్మెల్యే**



శివాలయం వద్ద జమ్మి మొక్కలకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

**జహీరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:**
జహీరాబాద్ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని గ్రామాల్లో గురువారం దసరా పండగను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని కైలాస గిరి శివాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన జమి మొక్కలకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు వేడుకల్లో పాల్గొని జమ్మి మొక్కలను పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మ కమిటి చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింలు, శ్రీ కేతకి ఆలయ కమిటి మాజీ చైర్మన్ నీల వెంకటేశం తదితరులు పాల్గొని ప్రజలకు జమ్మి ఆకులు పంచుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

## అంబరాన్ని అంటిన దసరా సంబురాలు

**-రావణ దిష్టిబొమ్మల దహనం**



దసరా ఉత్సవాలలో మాట్లాడుతున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
జిల్లాలోని ఆయాగ్రామాల్లో, పట్టణాలలో గురువారం దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. దేవాలయాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ప్రజలు దసరా ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విజయదశమి సందర్భంగా పట్టణాలతోపాటు ఆయాగ్రామాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

**ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే, నాయకులు...**
దసరా ఉత్సవాల సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సిద్దిపేట పట్టణ మున్సిపల్ పరిధిలోని నర్సాపూర్, రూరల్ పోలీసు స్టేషన్ హనుమాన్ దేవాలయం వద్ద అంజనేయస్వామి దేవాలయంలోలో జరిగిన దసరా వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు రంగధాంపల్లిలో ఏర్పాటుచేసిన రావణాసురుడి దిష్టిబొమ్మల దహనకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా హరీష్‌రావు ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆయనవెంట బిఆర్ఎస్‌నాయకులు కడవెర్గు రాజనర్సు, మచ్చ వేణుగోపాల్ రెడ్డి, కొండం సంపత్‌రెడ్డి, ముత్యల కనకయ్య, మామిండ్ల ఐలయ్య, తిరుమల్ రెడ్డి, రంగధాంపల్లి శ్రీనివాస్, వివిధపార్టీల నేతలు, కార్యకర్తలు, గ్రామప్రజలు పాల్గొని రావణుడి దిష్టిబొమ్మ దహనాన్ని అసక్తిగా తిలకించారు.

## పదేళ్ల పాలనలో ప్రజలకు బాకీపడింది బిఆర్ఎస్సే

**-నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు శ్రీకాంత్‌యాదవ్**

**చిన్నకోడూరు, అక్టోబరు 3, ప్రభాతవార్త:**
పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు మీరే బాకీపడ్డారని అందుకే ప్రతిపక్ష హోదా ఇచ్చారని నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు అరకాల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రతిదీ రాజకీయం చేయడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ సర్పంచ్‌లకు బిల్లులు ఇవ్వకుండా ఎగనామం పెట్టారని ఎవరికీ చెప్పుకోలేక మాజీ సర్పంచ్‌లు ఆస్తులు అమ్ముకొని అప్పులుకట్టుకొని, అప్పులు కట్టలేనివారు ఆత్మహత్యలకు సైతం పాల్పడ్డారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితులు లేవన్నారు. సమావేశంలో సేవాదళ్ నాయకులు కోనేటీ కర్ణాకర్, జేరిపోతుల బాబు, గౌరబోయిన స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఖాజాపూర్‌లో తాగునీటి కష్టాలు

**-పంచాయతీ కార్యదర్శిపై గ్రామస్థుల ఆగ్రహం**



ఖాజాపూర్‌లో వాటర్ ట్రాలీ వద్ద నీటి కోసం తంటాలుపడుతున్న ప్రజలు

**సిర్గాపూర్, అక్టోబరు 3, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని ఖాజాపూర్‌లో ప్రజలు తాగు నీటి ఎద్దడిని ఎదురుకుంటున్నారు. గత వారం రోజులుగా (దసరానవరాత్రుల్లో) నీటికష్టాలు తీర్చాలని పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకుపోతే సమస్యను పరిష్కరించకుండా అసభ్య పదజాలంతో (పత్రికల్లో రాసే వీలేలేకుండా) దూషించాడని గ్రామస్థులు ఆందోళన వ్యక్తంచేశారు. గ్రామానికి మిషన్ భగీరథ నీటిసరఫరా ఆగిపోవడంతో పాటు గ్రామంలోని గ్రామంలోని మంచినీటి పథకాల నుంచి సైతం తాగు నీరు సరఫరా కాకపోవడంతో గ్రామస్థులు పడ్డపాట్లు చెప్పనలవిగా ఉన్నాయి. ప్రయివేటు బోరు నుంచి ట్యాంకర్ల ద్వారా తాగు నీటిని తెచ్చుకుంటున్నామని గ్రామస్థులు విచారం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం మూలంగానే గ్రామంలో తాగునీటి ఎద్దడి నెలకొందని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో నీటి ఎద్దడి తొలగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్‌చేస్తున్నారు.

## తేన ఆటలపోటీల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నైబర్‌హుడ్ అసోసియేషన్

**రామచంద్రాపురం, అక్టోబరు 3, ప్రభాతవార్త:**
నైబర్‌హుడ్‌నెస్‌ను పెంపొందించేందుకు గత మూడు సంవత్సరాలుగా తెల్లాపూర్ పరిసరాల్లో ఉన్న గేటెడ్ కమ్యూనిటీల మధ్య నిర్వహిస్తున్న 4వ ఆటలపోటీల వాల్‌పోస్టర్‌ను తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు శుక్రవారం ఆవిష్కరించారు. మొదటిసంవత్సరం 400మంది, రెండవసంవత్సరం 800మంది, మూడోసంవత్సరం 1500మందికి పైగా క్రీడాకారులు క్రీడల్లో పాల్గొన్నట్లు అసోసియేషన్ బాధ్యులు గుర్తుచేశారు. క్రీడాపోటీల్లో దాదాపుగా 80 గేటెడ్ కమ్యూనిటీల నుంచి క్రికెట్, వాలీబాల్, పికిల్‌బాల్, టెన్నిస్, బ్యాట్మెంటన్, చెస్, క్యారమ్స్, టేబుల్‌టెన్నిస్ తదితర పోటీలలో అన్ని వయసులవారు పాల్గొంటారన్నారు. రేసింగ్ ఎహెడ్ సంస్థ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఘనంగా ముగిసిన దేవీనవరాత్రి ఉత్సవాలు

**-భక్తిశ్రద్ధలతో అమ్మవారి శోభాయాత్ర**
**-వేలంపాటలో చీర, నోట్లకట్టలు**



వేలంపాట నిర్వహిస్తున్న దృశ్యం

**రామచంద్రాపురం, అక్టోబరు 3, ప్రభాతవార్త:**
మల్లికార్జున్‌నగర్‌లో దసరాపర్వదినాలను పురస్కరించుకుని నిర్వహించిన దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు (19వమారు) భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిసాయి. అమ్మవారిని అందంగా అలంకరించిన వాహనంలో ప్రతిష్ఠించుకుని ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారికి అలంకరించిన చీరను, నోట్లకట్టలకు వేలంపాట నిర్వహించారు. చీరను పవన్‌కుమార్ లక్షా ఇరవైవేల రూపాయలకు, ఈశ్వర్ నోట్లకట్టను రూ.70వేలకు వేలంపాటలో దక్కించుకున్నారు.

## పట్టణంలో అలయ్‌బలయ్

**-పాల్గొన్న గిరిధర్‌రెడ్డి, ఉజ్వల్‌రెడ్డి**



అలయ్‌బలయ్‌లో పాల్గొన్న గిరిధర్‌రెడ్డి, నాయకులు ఉజ్వల్‌రెడ్డిలు

**జహీరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:**
దసరాపండగను పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని ఆదర్శనగర్‌లో తెలంగాణరాష్ట్ర సెట్విన్‌చైర్మన్ ఎన్.గిరిధర్‌రెడ్డి నివాసంలో నియోజకవర్గ కాంగ్రెస్‌నాయకులతోకలిసి అలయ్‌బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలయ్‌బలయ్‌లో పాల్గొన్న నాయకులు జమ్మి ఆకులను పంచుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్‌రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ రాంలింగారెడ్డి, సిడిసి చైర్మన్ ముబీన్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, సత్వీర్‌సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, కేతకి ఆలయ కమిటీ చైర్మన్ శేఖర్‌పాటిల్, వైస్‌ఎంపిపి రాములు, నియోజవర్గ నాయకులు మల్లారెడ్డి, రాజశేఖర్, మహిపాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, భీమయ్య, గుండారెడ్డి, జమీలాలోద్దీన్, సుబాష్‌రెడ్డి, అక్బర్, రాజు, నాగిరెడ్డి, అశ్విన్‌పాటిల్, హర్షవర్ధన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నతానెయల్ జగదీశ్వర్‌రెడ్డి, నరేష్, బబ్లూ, మల్లికార్జున్, నర్సింహాయాదవ్ పాల్గొన్నారు.

## అలయ్‌బలయ్‌లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే




మాజీ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

**నారాయణఖేడ్, అక్టోబరు 3, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ పట్టణంలోని భారతరాష్ట్రసమితి నియోజకవర్గ కార్యాలయంలో దసరా పండుగ సందర్భంగా నిర్వహించిన అలయ్‌బలయ్ కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డిపాల్గొని నియోజకవర్గంలోని బిఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు దసరాజమ్మినిపెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపిపిలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, పార్టీ సీనియర్‌నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

## దసరా సంబురాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



దసరా వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తదితరులు

**పటాన్‌చెరు, అక్టోబరు 3, ప్రభాతవార్త:**
దసరా పండుగను పురస్కరించుకొని పటాన్‌చెరు పట్టణంలోని మైత్రి స్టేడియంలో గురువారం సాయంత్రం నిర్వహించిన దసరాసంబురాల్లో పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిహెచ్ఎంసి కార్యాలయం వద్ద నిర్వహించిన ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొని, జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ వద్ద నిర్వహించిన శమీపూజలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, పురప్రముఖులతో కలిసి మైత్రిస్టేడియంలో నిర్వహించిన రావణాసుర దహన కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమంలో పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు.